

www.manavaarthamirror.com

మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం
03 సెప్టెంబర్ 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

ఆదాయంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సత్తా..

దేశంలో అత్యధిక ఆదాయం గల రైల్వే స్టేషన్లలో సికింద్రాబాద్‌కు 4వ స్థానం

గత ఆర్థిక సంవత్సరంలో రూ.1,276 కోట్ల ప్రయాణికుల ఆదాయం నమోదు

న్యూఢిల్లీ, హౌరా, చెన్నై తర్వాత నాలుగో స్థానంలో నిలిచిన సికింద్రాబాద్

1500 కండక్టర్ పోస్టుల భర్తీ: మంత్రి పొన్నం

1000 రోజుల పాలనలో టీజీఎస్‌ఆర్టీసీ సాధించిన ప్రగతిని వివరించిన ప్రభుత్వం

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.12,167 కోట్ల ఆర్థిక ప్రయోజనం

ఉద్యోగులకు రెండు పీఆర్సీలు, ఐదు డీఏలు.. 4,538 పోస్టుల భర్తీకి చర్యలు

ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేసిన మంత్రి పొన్నం

నేపాల్ వరదల్లో కైలాస యాత్రికులు గల్లంతు.. ఆచూకీ కోసం ఎదురుచూస్తున్న తెలుగు కుటుంబాలు

వరదల్లో పలువురు కైలాస యాత్రికులు గల్లంతు

లభ్యం కాని హైదరాబాద్ ఎన్నారై కుటుంబం

మరో యాత్రికుడు ధన్‌పాల్ రెడ్డి కోసం కుటుంబ సభ్యుల ఎదురుచూపు

గల్లంతైన వారిలో ఏపీకి చెందిన ఎన్నారై కూడా ఉన్నట్లు సమాచారం

సమాచారం అందక ఆందోళనలో పలు తెలుగు కుటుంబాలు

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజారంజకం

ఆర్థిక లోటు ఉన్నా సంక్షేమం ఆపలేదు: పొంగులేటి

వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

సామాన్యుల కష్టాలు తీర్చేందుకు కృషి చేశామన్న పొంగులేటి

రైతు సంక్షేమానికి రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడి

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ

(మిగతా 2వ పేజీలో)

కాంగ్రెస్‌లో కొత్తవాళ్ల పెత్తనాన్ని సహించబోను

రాజ్‌గోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్‌ను కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారన్న రాజ్‌గోపాల్ రెడ్డి

నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరగదని వ్యాఖ్య

వైఎస్సార్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడి

ఎటు చూసినా విధ్వంసం, వికృతమే

కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై కేటీఆర్ ఫైర్

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల

కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ విమర్శ

రూ.4.50 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ

రుణమాఫీ హామీని పూర్తిగా అమలు చేయలేదన్న కేటీఆర్

కాళేశ్వరం విషయంలో రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో

(మిగతా 2వ పేజీలో)

ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్‌కు రండి!

రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం

డిసెంబరు 7 నుంచి మూడు రోజులపాటు గ్లోబల్ సమ్మిట్

రక్షణ ఎక్స్‌పో--2026 ప్రారంభించాలని విజ్ఞప్తి

ఎయిర్‌షో, లైవ్ డెమోల ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చ

ఆదిలాబాద్ విమానాశ్రయానికి మరో 750 ఎకరాలు సేకరిస్తాం

డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు 416 ఎకరాల భూమి కేటాయింపు

న్యూఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 7 నుంచి మూడు రోజులపాటు జరగనున్న ఈ సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో--2026ను ప్రారంభించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం భేటీ అయి సమ్మిట్ లక్ష్యాలు, తెలంగాణలో రక్షణ రంగ పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ, అంతరిక్ష రంగాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. రక్షణ ఎక్స్‌పోలో భాగంగా ఏరోస్పేస్, రక్షణ, అంతరిక్ష రంగాలపై ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. దీనితోపాటు ఎయిర్‌షో, పారిశ్రామిక ప్రదర్శన, భూఉపరితల రక్షణ వ్యవస్థలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ ఎక్స్‌పోకు ముఖ్యఅతిథిగా హాజరై పారిశ్రామికవేత్తలు, రక్షణ రంగ సంస్థలకు మార్గనిర్దేశం చేయాలని రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు మంజూరు చేయాలని,

(మిగతా 2వ పేజీలో)

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 02 దివంగత స్వర్గీయ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మోదుగల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పరిపాలన ఒక స్వర్ణయుగం అని కొనియాడారు, పేద ప్రజలకోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ,104, ఫీజు రియంబర్స్మెంట్ , రైతులకు ఉచిత విద్యుత్, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు,రేషన్ కార్డులు, పావులా వడ్డీ రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, రెండు రూపాయలకు కిలో బియ్యం, నూతన ప్రాజెక్టులు నిర్మించి సువర్ణ పాలన అందించారని కొనియాడారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ గోశిక వినయ్, గ్రామం సర్పంచ్ లు తిగుళ్ళ చంద్రయ్య, గంజి వనజ కృష్ణ, కౌన్సిలర్ లు కోసనం రాకేష్ రెడ్డి, పాక చిరంజీవి , పిల్లలమర్రి మధుసూదన్,బద్రి గాలయ్య,కాసర్ల మంజుల,చింతల ఉమా మహేశ్వరి,బత్తుల వాణీ, కో ఆప్షన్ మెంబర్లు బాబా షరీఫ్,సందగల్ల విజయ సతీష్, షేక్ పతీమజానిబాబు,పస్తం గంగారాం, మార్కెట్ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, బోయ వెంకట్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, రామాలయం చైర్మన్ బోబ్బిళ్ళ మురళి, తదితరులు పాల్గొన్నారు..

శ్రీ జయ ల్యాబ్స్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 02

చౌటుప్పల్ మండలం మల్కాపూర్ గ్రామం లోని శ్రీ జయ ల్యాబ్స్ కంపెనీలో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ సీఐ జి. మన్మధ కుమార్ పాల్గొన్నారు. అనంతరం సీఐ జి. మన్మధ కుమార్ మాట్లాడుతూ శ్రీ జయ ల్యాబ్స్ కంపెనీ సిబ్బందికి రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పోలీస్ సిబ్బంది, శ్రీ జయ ల్యాబ్స్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 2 : కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన, 420 హామీలపై నిరసనగా సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు నాయకత్వంలో వారసిగూడ చౌరస్తా నుంచి సీతాఫల్మండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ జీహెచ్ఎంసీ జనరల్ సెక్రటరీ జికల మల్లేష్, రామేశ్వర్ గౌడ్, అరుణ్‌కుమార్, స్టాలిన్, పద్మ, సునీల్, మల్లికార్జున్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ పాఠశాలలో అల్పాహార వితరణ

-అనాధ పాఠశాల విద్యార్థులకు అండగా నిలిచిన ఆశిష్ కటారియా ను అభినందించిన- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్

హయత్ నగర్ సెప్టెంబర్ 2 మన వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురం అనాధ పాఠశాలలో ఆశిష్ కటారియా జన్మదినాన్ని పురస్కరించుకొని కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ఆకలితో ఉన్న అనాధలకు ఒక పూట కు ఆసరాగా నిలిచిన ఆశిష్ కటారియా ను అభినందించారు. పాఠశాల విద్యార్థులు, సేవాసమితి సభ్యులు ఆశిష్ కటారియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

సాధికార నాయకత్వం, బలోపేతమైన గ్రామసభ, మెరుగైన పాలన- ర్యాకల సంతోష- శ్రీనివాస్ కే సాధ్యం.!

రాష్ట్రస్థాయి సర్పంచుల శిక్షణ తరగతులకు-సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ హాజరు

యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ నిర్వహించిన సమాచార హక్కు, గ్రామసభ సామర్థ్యం పెంపు అనే అంశంపై 3 రోజులపాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులకు హాజరైన తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామసభను బలోపేతం చేయడం, పారదర్శకత, జవాబుదారితనం, ప్రజా భాగ్యస్వామ్యం, సమర్థవంతమైన స్థానిక పాలనపై దృష్టి సాధించి, విలువైన అభ్యసన, అనుభవం, అని అన్నారు ఈ విషయ సారాంశం నేడు తాజ్ పూర్ కు నా వంతు కృషి చేయడానికి దోహదం చేస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి శిక్షణ తరగతులకు ఎంపికైన గ్రామ సర్పంచులు, ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై మునుగోడులో బీఆర్ఎస్ ధర్నా

కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన.. 420 హామీలు నెరవేర్చే వరకు పోరాటం: మాజీ ఎమ్మెల్యే

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 02 కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా తీవ్ర నయవంచనకు పాల్పడుతోందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో భారీ ధర్నా నిర్వహించారు.ధర్నాకు బయలుదేరే ముందు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వందలాది కార్లు, ద్విచక్రవాహనాలు, వేలాది మంది బీఆర్ఎస్ శ్రేణులతో భారీ కాన్వాయ్‌గా మునుగోడుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మునుగోడులో బీఆర్ఎస్ జెండాలు, కార్యకర్తల నినాదాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులు, మహిళలు, యువతను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. 420 హామీలు నెరవేర్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి, చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచుల సంఘం యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గిర్కటి నిరంజన్‌గౌడ్, ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సుర్వంటి శ్రీధర్‌రెడ్డి, సంఘం చౌటుప్పల్ మండల అధ్యక్షుడు సుర్వి మల్లేష్‌గౌడ్, నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మూసీ ప్రాజెక్ట్‌పై రేవంత్ స్పీడ్..

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ల్యాండ్ పూలింగ్ విధానంపై పారదర్శకమైన నిబంధనలను రూపొందించుకోవడంతో పాటు ఎఫ్టీఎల్ (ఫ్రీమ), బఫర్ జోన్ , అసైన్డ్ భూముల సేకరణ విషయంలో స్పష్టమైన విధానాన్ని తయారు చేసుకోవాలని ఆదేశించారు. భూసేకరణ సమయంలో భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్ ఫేజ్-2 పనులకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని, ప్రాజెక్టుల నిర్మాణానికి అతి తక్కువ వడ్డీకి లభించే రుణాలపై మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. అంతేకాకుండా టీడీఆర్ (ఆ=) కేటాయింపులపై ప్రతి వారం సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రాజెక్ట్‌తో పాటు పరిసర ప్రాంతాల పర్యాటక అభివృద్ధిపై ఫోకస్ పెట్టిన సీఎం, మంచిరేవులలోని ఓంకారేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి టెండర్లను తక్షణమే ఆహ్వానించాలని, కొత్వాల్‌గూడా బర్డ్స్ పార్క్‌కు ప్రచారం కల్పించి పర్యాటకులను ఆకట్టుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జీవో 77పై రగడ..

సీఎం రేవంత్ రెడ్డికి థియేటర్ల యజమానుల లేఖ

తెలంగాణలో సినిమా టికెట్ ధరల నియంత్రణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో 77పై వివాదం ముదురుతోంది. ఈ జీవో ఏకపక్షంగా ఉందని, కేవలం నిర్మాతలకు మేలు చేసేలా రూపొందించారని ఆరోపిస్తూ తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసింది. స్టేట్ ఫిల్మ్ ఛాంబర్, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి కీలక భాగస్వామ్య పక్షాలను సంప్రదించకుండా, కేవలం తెలుగు యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్ ధరల పెంపు వల్ల ఎగ్జిబిటర్లకు ఎటువంటి లాభం లేదని, థియేటర్ల నిర్వహణ, సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు వంటి ఆర్థిక భారాలన్నింటినీ తామే భరిస్తున్నామని వారు స్పష్టం చేశారు. కరోనా అనంతర కాలంలో ప్రేక్షకులకు మెరుగైన అనుభూతిని అందించేందుకు గత మూడేళ్లలో సుమారు రూ. 300 కోట్లు వెచ్చించి థియేటర్లను ఆధునీకరించామని, అయితే ప్రస్తుత నిబంధనల వల్ల టికెట్ ధరలను నిర్ణయించే హక్కును కూడా కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నూతన నిబంధనల ప్రకారం టైర్-2, టైర్-3 పట్టణాల్లోని ఎయిర్-కూల్డ్ థియేటర్లను ఏసీ థియేటర్లుగా మార్చాలంటే ఒక్కో స్క్రీన్‌కు సుమారు రూ. 60 నుండి 80 లక్షల వరకు వ్యయమవుతుందని, ఈ ఆర్థిక భారాన్ని భరించలేక ఇప్పటికే అనేక థియేటర్లు మూతపడ్డాయని వారు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 400కు పైగా సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఉండగా, వాటిపై సుమారు 20,000 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని గుర్తుచేశారు. ఈ జీవో అమలులోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని థియేటర్లు మూతపడి, ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, చిత్ర పరిశ్రమకు వెన్నెముకగా నిలిచే ఎగ్జిబిటర్ల ప్రయోజనాలను కాపాడే విధంగా జీవో 77ను పునఃసమీక్షించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఆయన చొరవ తీసుకుని తమ సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.



పోచమ్మ తల్లి ఆలయానికి భారీ విరాళం

కల్వకుర్తి సెప్టెంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్ నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ సభ్యులకు చెక్ రూపంలో అందజేశారు. ఆలయాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం పట్టణంలోని ఈధమ్మ మాంధాత బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

కాంగ్రెస్ హామీల పై బీఆర్ఎస్ ధ్వజం

కల్వకుర్తి, సెప్టెంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించిన 6 గ్యారంటీలు, 420 హామీలు 1000 రోజులు గడిచినా అమలు కాలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఆమనగల్ లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం బాకీ కార్డులను పంపిణీ చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు హాజరయ్యారు.

హైదరాబాద్ లో అంకురా-
-న్యూ హొరైజన్స్ బాలల అభివృద్ధి కేంద్రాలు ప్రారంభం....

గచ్చిబౌలి వార్త మిర్రర్ : చిన్నారులకు సమగ్ర అభివృద్ధి సేవలు అందించేందుకు అంకురా హాస్పిటల్స్ ఫర్ ఉమెన్ & చిల్డ్రన్, న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా గచ్చిబౌలి, కేపీహెచ్బీ యూనిట్లలో ఏర్పాటు చేసిన నూతన బాలల అభివృద్ధి కేంద్రాలను ప్రముఖులు అల్లు స్నేహా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంకురా హాస్పిటల్స్ ఎండీ డా. కృష్ణ ప్రసాద్ రావు వున్నం, న్యూ హొరైజన్స్ వ్యవస్థాపకులు డా. సమీర్ దల్వాయి పాల్గొన్నారు. 2003లో ముంబైలో ప్రారంభమైన న్యూ హొరైజన్స్ సంస్థ ఆటిజం, ఏ డీ ఎచ్ డీ , సెరెబ్రల్ పాల్సీ, డౌన్ సిండ్రోమ్ తదితర అభివృద్ధి సంబంధిత సమస్యలు ఉన్న చిన్నారులకు ప్రత్యేక సేవలు అందిస్తోంది. ఈ భాగస్వామ్యంతో డెవలప్మెంటల్ పీడియాట్రిషియన్లు, స్పీచ్ థెరపిస్టులు, సైకాలజిస్టులు, ఫిజియోథెరపిస్టుల సేవలు ఒకే వేదికపై అందుబాటులోకి రానున్నాయి. చిన్నారుల శారీరక, మానసిక, భావోద్వేగ అభివృద్ధికి అవసరమైన సేవలను ఒకే చోట అందించడమే కేంద్రాల ప్రధాన లక్ష్యమని ఈ కేంద్రాలు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తాయని నిర్వాహకులు తెలిపారు.

మాదాపూర్ లో బైక్ దొంగ అరెస్ట్.. 3 చోరీ బైకులు స్వాధీనం....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న ఓ యువకుడిని మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి మూడు చోరీకి గురైన బైకులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. మేకల మణికంఠ (21) ఓ ప్రైవేట్ హోటల్లో ఫ్రంట్ ఆఫీస్ బాయ్గా పనిచేస్తున్నాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఇళ్ల ముందు, హాస్టళ్ల వద్ద, పార్కింగ్ ప్రాంతాల్లో నిర్లక్ష్యంగా నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకునేవాడు. బైక్లను చోరీ చేసే క్రమంలో స్పార్క్ ప్లగ్ను తొలగించి, వైర్లను కనెక్ట్ చేసి వాహనాన్ని స్టార్ట్ చేసి అక్కడి నుంచి తీసుకెళ్లేవాడని పోలీసులు తెలిపారు. పెట్రోలింగ్లో భాగంగా అయ్యప్ప సొసైటీ, మాదాపూర్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న మణికంఠను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో మూడు బైక్ చోరీలకు పాల్పడినట్లు నిందితుడు అంగీకరించినట్లు తెలిపారు. అనంతరం అతని నివాసానికి సమీపంలో దాచిన మూడు చోరీ బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

బీజేపీ పై దాడి.. కాంగ్రెస్‌కు గట్టి హెచ్చరిక!

- ఊర్కొండలో బీజేపీ నేతల నిరసన

కల్వకుర్తి, సెప్టెంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:-
బీజేపీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడటం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని ఊర్కొండ బీజేపీ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. దాడిని నిరసిస్తూ బుధవారం ఊర్కొండ మండల కేంద్రంలోని హనుమాన్ కమాన్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట బీజేపీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఖబర్దార్ కాంగ్రెస్ గుండాల్లారా అంటూ నినాదాలు చేశారు. నాయకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేయాలే తప్ప ప్రత్యర్థి పార్టీ కార్యాలయాల పై దాడులకు పాల్పడటం సరికాదన్నారు. రాజకీయంగా బీజేపీని ఎదుర్కోలేకనే కాంగ్రెస్ నాయకులు దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. బీజేపీ కార్యాలయం పై దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోంశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నందున ఈ ఘటన పై తక్షణమే స్పందించి నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారి పై రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు.

చర్యలు లేకుంటే ఉద్యమం తప్పదు

దాడికి పాల్పడిన వారి పై వెంటనే చర్యలు తీసుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని రాజేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అవసరమైతే మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు భారీ ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని, నిందితుల పై చర్యలు తీసుకోకుంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం పై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యాన్ని, చట్టబద్ధ పాలనను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. "దాడికి పాల్పడిన వారి పై చర్యలు తీసుకునే వరకు బీజేపీ పోరాటం ఆగదు లేదంటే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం" అని హెచ్చరించారు.

కాంగ్రెస్ హామీలు ఎక్కడ..అమలు ఎప్పుడు?

ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను ప్రజలకు స్పష్టంగా వెల్లడించి, ఏ హామీ ఎంతవరకు అమలైందో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఎన్నికల సమయంలో హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత "మౌనం" అనే విధానం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కాలపరిమితితో అమలు చేయాలని కోరారు.

హామీలు అమలు పై ప్రజల తరఫున బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. "420 హామీలకు లెక్క చెప్పాలి.. ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయాలి" అని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ జిల్లా కార్యవర్గ సభ్యులు ముచ్చర్ల లక్ష్మారెడ్డి, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు అంజనేయులు, ఉపాధ్యక్షులు వెంకటేష్, శ్రీను, రవీందర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు బుచ్చన్న, బి జె వై ఎం అధ్యక్షులు పూర్ణ ,మాజీ అధ్యక్షులు గణేష్ ,బూత్ అధ్యక్షులు ప్రదీప్ గౌడ్,మల్లేష్, అంజనేయులు,సందీప్,గోపి, మల్లేష్ కిట్టు ,ధర్మారెడ్డి,రామ్ రెడ్డి, తదితరులు పాలుగొన్నారు.

రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
-- ఒక్క క్షణం నిర్లక్ష్యం.. జీవితాంతం విషాదం.!

సురక్షిత ప్రయాణం- బాధ్యత పౌరసత్వానికి ప్రతీక.!

యాదాద్రి సెప్టెంబర్ 2 మన వార్త మిర్రర్ ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ క్రమశిక్షణ, సురక్షిత ప్రయాణంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాలు కేవలం యాదృచ్ఛిక ఘటనలు కావని, అనేక సందర్భాల్లో అజాగ్రత్త, అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని ప్రజలకు వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించడం, వాహనాలను నిర్ణీత వేగ పరిమితిలో నడపడం, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను పాటించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువతలో వేగంపై ఆసక్తి కంటే ప్రాణ భద్రతపై బాధ్యతాభావం పెంపొందించాల్సిన అవసరం ఉందని పోలీసులు సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం ద్వారా డ్రైవర్ మాత్రమే కాకుండా రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడపడం, ప్రమాదకరంగా ఓవర్‌టేకింగ్ చేయడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని వాహనదారులకు సూచించారు. ప్రమాదం జరిగిన సందర్భంలో బాధితులకు తక్షణ సహాయం అందించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. "రోడ్డుపై మనం తీసుకునే ప్రతి నిర్ణయం మన జీవితాన్నే కాదు... మన చుట్టూ ఉన్న వారి జీవితాలను కూడా ప్రభావితం చేస్తుంది." అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతను కేవలం పోలీసుల బాధ్యతగా కాకుండా ప్రతి వాహనదారుడు, పాదచారి మరియు పౌరుడు సామూహిక బాధ్యతగా భావించి నిబంధనలు పాటించాలని యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

ఎల్బీనగర్ లో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు

వైయస్సార్ వర్ధంతి వేడుకల్లో సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్న మధుయాష్కి గౌడ్ ని ఎల్బీనగర్ నుండి తరిమికొట్టేంత వరకు నా పోరాటం ఆగదు

మధు యాస్కి గౌడ్ కు ఎల్బీనగర్ ప్రజలపై ప్రేమ లేదని వసూళ్ల కోసం మాత్రమే ఎల్బీనగర్ వస్తున్నా మధుయాష్కి గౌడ్

ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణకు గురైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి

ఎల్బీనగర్, 2 సెప్టెంబర్ :
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కరుడు గట్టిన కాంగ్రెస్‌వాది డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని ఎల్బీనగర్‌లోని వైయస్సార్ చౌరస్తాలో వారి విగ్రహానికి సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగి, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేద ప్రజల పక్షపాతిగా నిలిచి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.

వైయస్సార్ లాంటి నాయకులను ఆదర్శంగా తీసుకొని తాను కూడా కాంగ్రెస్ పార్టీలో గత 40 ఏళ్లుగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా, పార్టీ సిద్ధాంతాల కోసం కరుడుగట్టిన కాంగ్రెస్‌వాదిగా పనిచేశానని తెలిపారు.

ఎల్బీనగర్ లో వైయస్సార్ విగ్రహ ఏర్పాటు విషయంలో మధుయాష్కీ అడ్డంకులు సృష్టిస్తే అడ్డంకులను అధిగమించి తాను విగ్రహాన్ని ఏర్పాటు చేశానన్నారు. ఈ విషయంలో మధుయాష్కీ తనపై వ్యక్తిగత కక్షపెంచుకుని కల్పిత ఆడియోలతో కుట్రలు చేసి పార్టీ పెద్దలపై ఒత్తిడి తీసుకు వచ్చి తనను సస్పెన్షన్ కు గురిచేశారని జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు.

మధుయాష్కి, ఆయన అనుచరులు ఎల్బీనగర్ లో విచ్చలవిడిగా దోపిడీ పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మసాజ్ సెంటర్లను ఏర్పాటు చేసి యువతను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. కనీసం డాక్టర్ హోదా కూడా లేని మధుయాష్కి అనుచరుడు నాలుగు ఆసుపత్రులు ఏర్పాటు చేసి ప్రజల నుండి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా ఎల్బీనగర్ లో ప్రైవేట్ ఆసుపత్రులను సిండికేట్‌గా మార్చి రోగుల నుంచి భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. వీటన్నింటిపై తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని సరైన సమయంలో వీటన్నింటిపై ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆధారాలను వెల్లడిస్తానని జక్కిడి గుర్తు చేశారు.

పీసీసీ అధ్యక్షుడు, మంత్రి,
ముఖ్యమంత్రి పదవులు వస్తాయని మధుయాష్కి తనకు తాను ప్రచారం చేసుకుంటూ పూర్తిగా ఊహాలోకంలో మునిగిపోయి ఒక మానసిక రోగిగా తయారయ్యాయని ఎద్దేవా చేశారు. ప్రజాక్షేత్రంలో బలం లేని మధుయాష్కీకి పదవులు ఇస్తే ఆయనకు వ్యక్తిగత లాభమే తప్ప కాంగ్రెస్ పార్టీ కి ఏమి లాభముండదని అన్నారు.

సస్పెన్షన్ అనంతరం గాంధీభవన్ లో నేను మధుయాష్కిపై మాట్లాడిన తర్వాతే మధుయాష్కి ఇటీవల ఆయన ఎల్బీనగర్‌లో పర్యటనలు చేస్తున్నారని అన్నారు.

మధుయాష్కికి ఎల్బీనగర్‌పై గానీ, ఇక్కడి ప్రజలపై గానీ నిజమైన ప్రేమ లేదని, కేవలం కలెక్షన్ల కోసమే ఇక్కడికి వస్తున్నారని ఆరోపించారు.

మధుయాష్కి నాయకత్వంలో 18 డివిజన్లు ఉన్న ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరిచే పరిస్థితి కూడా లేదని కొన్ని సర్వే సంస్థలు, మీడియా సంస్థలు ఇప్పటికే వెల్లడించాయని అన్నారు. ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడిందో పార్టీ పెద్దలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆలోచించు కోవాల్సిన అవసరం ఉందన్నారు.

తాను చివరి వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని, కస్తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ఎవరైనా భ్రష్టు పట్టిస్తే తాను సహించబోనని పేర్కొన్నారు. ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ పార్టీని కాపాడేందుకు, మధుయాష్కిని ఎల్బీనగర్ నుంచి తరిమికొట్టే వరకు తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ హామీతో ఢిల్లీ మార్చ్‌ను ఉపసంహరించుకున్న సీజేపీ

సెప్టెంబర్ 5న తలపెట్టిన ఢిల్లీ మార్చ్‌ను రద్దు చేసుకున్న సీజేపీ

సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల హామీ

నిరసనకారులపై పెట్టిన ఎఫ్ఐఆర్‌లు ఎత్తివేయనున్నట్టు వెల్లడి

ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు 3 నెలల్లో పరిహారం

ప్రభుత్వ హామీలకు కట్టుబడి ఉంటారని ఆశిస్తున్నట్టు సీజేపీ స్పష్టీకరణ

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 5న ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు నిర్వహించ తలపెట్టిన నిరసన యాత్రను విరమించుకుంటున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సానుకూల హామీలు ఇచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీజేపీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ మంగళవారం సర్వోన్నత న్యాయస్థానానికి వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, నీట్ వివాదం కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు మూడు నెలల కాలపరిమితిలోగా పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, జులై 20 నుంచి 25 మధ్య కాలంలో నిరసనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను తదుపరి విచారణకు తీసుకెళ్లబోమని, కొత్త కేసులు నమోదు చేయబోమని స్పష్టం చేశారు. గతంలో సీజేపీకి ఇచ్చిన హామీలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ప్రభుత్వ హామీలపై సీజేపీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ స్పందిస్తూ, “కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సానుకూల హామీలకు, వాటికి లభించిన న్యాయపరమైన భరోసాకు అనుగుణంగా సెప్టెంబర్ 5న తలపెట్టిన మార్చ్‌ను ఉపసంహరించుకోవడమే సముచితమని భావిస్తున్నాం. న్యాయస్థానం జారీ చేసిన తాజా ఉత్తర్వులకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆశిస్తున్నాం” అని పేర్కొన్నారు. నీట్-యూజీ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో నిరసనకారులపై నమోదైన కేసులను ఎత్తివేస్తామని జులై 25న ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ సీజేపీ ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. కాగా, సీజేపీ తాజాగా తీసుకున్న నిరసన రద్దు నిర్ణయాన్ని జస్టిస్ సూర్యకాంత్ ‘మంచి పరిణామం’గా అభివర్ణిస్తూ ప్రశంసించారు.

హైదరాబాద్‌కు ప్రపంచస్థాయి వర్సిటీలు

హైదరాబాద్ : హైదరాబాద్ నగరం గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా ఎదిగే క్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. బ్రిటన్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక ‘యూనివర్సిటీ ఆఫ్ లండన్’, అమెరికాలోని బోస్టన్‌కు చెందిన ‘నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ’ తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నాయి. ఈ రెండు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని ‘తెలంగాణ రైజింగ్’ ప్రతినిధి బృందం బ్రిటన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. అయితే, రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో, అధికారుల బృందం అగ్రరాజ్యంలో పర్యటించింది. ఈ పర్యటనల్లో భాగంగా నిర్వహించిన ఉన్నత స్థాయి చర్చలు సఫలీకృతం కావడంతో, ఈ ప్రఖ్యాత విద్యాసంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అంగీకరించాయి. వీటితో పాటు, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం సైతం తెలంగాణలో స్వల్పకాలిక ‘ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు’, విభిన్న కోర్సులను అందించేందుకు ఆసక్తి కనబరిచినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలతో జరిపిన చర్చలు కూడా ఫలవంతమయ్యాయి. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు తెలంగాణతో భాగస్వామ్యం కావడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర యువత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా హైదరాబాద్?లోనే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం కింద విదేశీ వర్సిటీలకు లభించిన వెసులుబాటును వినియోగించుకుంటూ, ఉన్నత విద్యా రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటోంది.

14 వేల అడుగుల ఎత్తులో ఇంజిన్ సమస్య.. గోవాకు తిరిగొచ్చిన ఇండిగో విమానం

ఉదయం 9:16కు గోవా నుంచి బయలుదేరిన విమానం

9:30కు ఫుల్ ఎమర్జెన్సీ ప్రకటించిన ఏటీసీ

9:51కు గోవాలో సురక్షితంగా ల్యాండ్

క్షేమంగా బయటపడ్డ ప్రయాణికులు.. 3:30 గంటలకు రీషెడ్యూల్

గోవా నుంచి ఢిల్లీ బయలుదేరిన ఇండిగో విమానంలో మంగళవారం ఉదయం ఇంజిన్ సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని తిరిగి గోవా విమానాశ్రయానికి మళ్లించారు. పరిస్థితిని గుర్తించిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) కొద్దిసేపు ఫుల్ ఎమర్జెన్సీ ప్రకటించింది. విమానం సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇండిగో 6ఈ 2102 విమానం ఉదయం 9:16 గంటలకు గోవా నుంచి ఢిల్లీకి బయలుదేరింది. కొద్దిసేపటికే విమానంలోని ఓ ఇంజిన్‌లో సమస్య గుర్తించారు. దీంతో పైలట్లు విమానాన్ని గోవా వైపు మళ్లించారు. ఉదయం 9:30 గంటల సమయంలో ఏటీసీ ఫుల్ ఎమర్జెన్సీ ప్రకటించింది. విమానం దక్షిణ మహారాష్ట్ర తీర ప్రాంతం మీదుగా సుమారు 14 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న సమయంలో వెనక్కి మళ్లినట్లు ఫ్లైట్ రాడార్24 డేటా తెలిపింది. గోవాకు చేరుకున్న విమానం ఉదయం 9:51 గంటలకు రన్‌వే 28పై సురక్షితంగా ల్యాండ్ అయింది. అనంతరం స్టాండ్ 6 వద్ద పార్క్ చేశారు. దీంతో ఉదయం 10:03 గంటలకు ఏటీసీ ఎమర్జెన్సీని ఉపసంహరించింది. విమానంలోని ప్రయాణికులంతా సురక్షితంగా దిగారు. వారిని బోర్డింగ్ ప్రాంతంలోకి తరలించారు. ఢిల్లీ వెళ్లాల్సిన విమానాన్ని మధ్యాహ్నం 3:30 గంటలకు రీషెడ్యూల్ చేశారు. విమానం ప్రయాణానికి అనుకూలంగా ఉందని నిర్ధారించిన తర్వాతే బయలుదేరనుంది. ఇంజిన్‌లో అసలు ఏ సమస్య తలెత్తిందన్నది ఇంకా తెలియాల్సి ఉంది.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాల ప్రభావం ప్రధానంగా గ్రామీణ తెలంగాణపై పడుతుందని హరీశ్‌రావు అన్నారు. చిన్న పట్టణాలు, మండలాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ కళాశాలలు పరిమితంగా ఉన్నందున ప్రైవేట్ కళాశాలలే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందించే ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయని చెప్పారు.



పేద విద్యార్థులకు తీవ్ర నష్టం

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఉన్నత విద్యకు భరోసాగా నిలిచిందని హరీశ్‌రావు అన్నారు. ఒక కళాశాల మూతపడటం వల్ల ఆ ప్రాంతంలోని వందలాది, వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్య దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల ఆ భారం కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు, సిబ్బంది, చివరకు విద్యార్థులపై పడుతోందని ఆరోపించారు.

5 నుంచి 10 నెలలుగా జీతాలు పెండింగ్

తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రం అందించారని హరీశ్‌రావు తెలిపారు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, సిబ్బందికి లి5 నుంచి 10 నెలల వరకు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయనిలి వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు. వేలాది కుటుంబాల జీవనోపాధితో ముడిపడి ఉన్న ఈ సమస్యపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలో రూ.19,500 కోట్లు చెల్లించాం

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో సుమారు రూ.2,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఆ బకాయిలను చెల్లించడంతో పాటు పథకాన్ని కొనసాగించామని పేర్కొన్నారు. పెద్ద నోట్ల రద్దు, కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆపలేదని అన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో గత కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన బకాయిలతో కలిపి మొత్తం లిరూ.19,500 కోట్లనులి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద కేసీఆర్ ప్రభుత్వం చెల్లించిందని ఆయన పేర్కొన్నారు.

3 బడ్జెట్లు పూర్తయినా.. 10 వేల కోట్ల బకాయిలు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు పాత బకాయిలను పూర్తిగా చెల్లిస్తామని హామీ ఇచ్చిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఇప్పటికే మూడు బడ్జెట్లు పూర్తయినా దాదాపు లిరూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలులి పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. వైఎస్సార్ ప్రారంభించిన పథకంగా చెప్పుకునే ప్రభుత్వం దాన్ని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే పూర్తిగా విడుదల చేసి, కళాశాలలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు ఊరట కల్పించాలని హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లి

హైదరాబాద్‌లో నిమజ్జనం వివాదం హైడ్రా వర్సెస్ గణేశ్ ఉత్సవ సమితి

హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనంపై కొత్త వివాదం

తాము అభివృద్ధి చేసిన చెరువుల్లో నిమజ్జనం కుదరదన్న హైడ్రా

అడ్డుకునే అధికారం హైడ్రాకు లేదన్న గణేశ్ ఉత్సవ సమితి

యథావిధిగా అన్ని చెరువుల్లోనూ నిమజ్జనం చేస్తామని స్పష్టీకరణ

హైదరాబాద్: హైదరాబాద్‌లో వినాయక చవితి పండుగ సమీపిస్తున్న తరుణంలో విగ్రహాల నిమజ్జనంపై మరోసారి వివాదం నెలకొంది. తాము పునరుద్ధరించిన చెరువుల్లో విగ్రహాల నిమజ్జనాన్ని అనుమతించబోమని హైడ్రా స్పష్టం చేయడంతో ఈ వివాదం రాజుకుంది. అయితే, ఈ నిర్ణయాన్ని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి తీవ్రంగా వ్యతిరేకించింది. హైడ్రా ప్రకటనపై గణేశ్ ఉత్సవ సమితి ఘాటుగా స్పందించింది. విగ్రహాల నిమజ్జనాన్ని అడ్డుకునే అధికారం హైడ్రాకు లేదని సమితి స్పష్టం చేసింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని అడ్డుకోవాలని చూడటం తగదని, ప్రతి ఏటా మాదిరిగానే నగరంలోని అన్ని చెరువుల్లోనూ నిమజ్జనం నిర్వహించి తీరుతామని ఉద్ఘాటించింది. హిందూ పండుగలపై ప్రభుత్వం ఆంక్షలు విధించడం సరికాదని ఉత్సవ సమితి పేర్కొంది. విగ్రహ నిమజ్జనం వల్ల చెరువులు కలుషితమవుతున్నాయనడానికి ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేవని వాదించింది. ఇరుపక్షాల మధ్య నెలకొన్న ఈ భిన్న వాదనలతో ప్రస్తుతం నిమజ్జనంపై గందరగోళం నెలకొంది.

కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతోంది?

విజయవాడ--హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే లికేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడులితో వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో తెలంగాణలో రక్షణ రంగ పెట్టుబడులపై సీఎం చర్చించనున్నట్లు సమాచారం. డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న లిలిఇన్వెస్ట్ తెలంగాణ సదస్సులిలో పలు డిఫెన్స్ కంపెనీలతో పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశాలపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు కేంద్ర మంత్రులతో రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై సీఎం సమావేశాలు.. మరోవైపు పార్టీ అధిష్ఠానంతో కీలక భేటీలు జరగనుండటంతో రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనపై తెలంగాణ కాంగ్రెస్‌లో ఆసక్తి నెలకొంది. కొండా సురేఖ వ్యవహారంపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? క్రమశిక్షణా కమిటీ నివేదికపై చర్యలు ఉంటాయా? మంత్రివర్గంలో మార్పులు, చేర్పులకు ఈ భేటీలు బాటలు వేస్తాయా?లి అన్నదే ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు.. తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో భారీ ఊరట

షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి ప్రభుత్వం జారీ చేసిన ఎనిమిది జీవోలను సవాలు చేస్తూ విజయ్ గోపాల్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంతో, విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి పథకాల అమలుపై మధ్యంతర స్టే విధించారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ, ఈ పథకాలు 2014 నుంచి నిరంతరాయంగా అమలవుతున్నాయని, పిటిషనర్ లబ్ధిదారుడు కానందున ఆయనకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని కోర్టుకు తెలిపారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలపై దాఖలైన ఇలాంటి వ్యాజ్యాలను డివిజన్ బెంచ్ మాత్రమే విచారించాలని వాదించారు. షాదీ ముబారక్ వంటి పథకాలకు సుప్రీంకోర్టు కూడా గతంలో అనుమతినిచ్చిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అడ్వకేట్ జనరల్ వాదనలతో ఏకీభవించిన డివిజన్ బెంచ్, సింగిల్ జడ్జి ఇచ్చిన స్టే ఉత్తర్వులను ఎత్తివేస్తూ తీర్పునిచ్చింది. హైకోర్టు తాజా నిర్ణయంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా కొనసాగనుంది.

టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు హౌస్ అరెస్ట్

తరలించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నిస్తూ... ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ నాయకులపై కాంగ్రెస్ శ్రేణులు దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. బాధితులను పరామర్శించడానికి వెళుతుంటే అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1000 రోజుల పాలనలో ప్రజలను తీవ్రంగా దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనానికి అతి సమీపంలో ఉందని జోస్యం చెప్పారు. ఈ ఘటనతో అటు నల్గొండలోనూ, ఇటు రాజధాని హైదరాబాద్‌లోనూ ఇరు పార్టీల మధ్య ప్రతిఘటనలు తీవ్రరూపం దాల్చాయి. నల్గొండలోని వర్షిత్ రెడ్డి ఇల్లు, కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసనగా బీజేపీ కౌంటర్ ఎటాక్‌కు దిగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించేందుకు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు తీవ్రంగా శ్రమించి అడ్డుకున్నారు. నిరసనలు, అరెస్టులతో రెండు పార్టీల మధ్య ఘర్షణ పూరిత వాతావరణం కొనసాగుతోంది.

ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంపై అభాండాలు వేయడం సరికాదు: బండి సంజయ్

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఎంపీ ల్యాడ్స్ నిధుల ఖర్చు వివరాలను ఆయన గణాంకాలతో సహా మీడియాకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తన నియోజకవర్గానికి రూ. 17.50 కోట్లు కేటాయించగా, అందులో ఏకంగా 94.1 శాతం నిధులకు (రూ. 16.47 కోట్లు) సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, సీసీ రోడ్ల వంటి ప్రజావసరాల కోసం గత మూడేళ్లలో 627 ప్రతిపాదనలను కలెక్టర్లకు పంపగా, వాటిలో 82.29 శాతం పనులకు ఇప్పటికే ఆమోదం లభించిందన్నారు. అంతేకాకుండా, గతంలో 16వ లోక్‌సభ సభ్యుడిగా ఉన్న బి. వినోద్ కుమార్ ఖర్చు చేయకుండా వదిలేసిన రూ. 2.5 కోట్ల నిధులను కూడా తానే ఉపయోగించినట్లు గుర్తుచేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్రం ఇచ్చే నిధులు చాలడం లేదని, ప్రతి ఏటా ఎంపీ లాడ్స్ కోటాను పెంచాలని ఎంపీలంతా విజ్ఞప్తి చేస్తున్న తరుణంలో ఇలాంటి ఏకపక్ష నివేదికలు ఇవ్వడం అన్యాయమని సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపు నుంచి కలెక్టర్ల ఆమోదం, పనుల అమలు వరకు అనేక దశలు ఉంటాయని... ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ నిధులన్నీ ప్రాసెస్ అయ్యాయని తెలిపారు. ప్రజల విజ్ఞప్తుల కోసం సీఎస్ఆర్ నిధులను కూడా సేకరిస్తున్నామని పేర్కొన్న ఆయన, ఇకనైనా వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని సదరు సంస్థకు హితవు పలికారు.